# నవభూమి

# నల్లగొండ

అనుబంధం

11 ఏప్రిల్,2025 శుక్రవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి

# తూట్లు పొడుస్తున్నది

- రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది
- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి






**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 10:-** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని, రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. ఎఐసీసీ పిలుపు మేరకు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలు చేత బూని పాదయాత్ర నిర్వహించారు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మోడీ ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, సీనియర్ నాయకులు పీ.రామలింగయ్య, సయ్యద్ మహబూబ్ ఆలీ, బ్లాక్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నుకల వేనుగోపాలెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశుడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి. జాని, మోయిజ్, షేక్ అజారుద్దీన్, బసవయగౌడ్, కాంతారెడ్డి, గాజుల శ్రీనివాస్, బెజ్జం సాయి, ఇజ్రాయిల్, ఎన్ఎస్ ఐయు జిల్లా అధ్యక్షుడు ఎండి.ఆరిఫ్, పాల్గొన్నారు.

## సన్నబియ్యం లబ్ధిదారులతో సహపంక్తి భోజనం





రైతు ధాన్యానికి మద్దతు ధరలు ఇప్పించడంలో

# ప్రభుత్వాలు విఫలం

- ట్రంపు సుంకాలు, దేశంలో గ్యాస్ ధరలతో ప్రజలకు మరింత కష్టాలు
- రైతు ధాన్యానికి మద్దతు ధరలు ఇప్పించడంలో ప్రభుత్వాలు విఫలం
- ఆరు గ్యారెంటీలకు గ్యారంటీ లేకుండాపోయింది
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 10:-** రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇప్పించడంలో కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కూడా ఇప్పించలేకపోతున్నారని దీనివల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మిల్లుల వద్ద ధాన్యాన్ని అమ్ముకునేందుకు వెళ్లిన రైతులకు అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అరికట్టాల్సిన అధికారులు పర్యవేక్షించుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన రైతులు అక్కడ ధాన్యాన్ని అమ్ముకోవడం లేదని మిల్లులకే ఎక్కువగా ధాన్యం అమ్ముకుంటున్నారని మిల్లుల్లో అమ్ముకున్న ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పుడే రైతులకు కనీసం మద్దతు ధర అందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావొస్తుందని రెండు సీజన్లు దాటిపోయాయని కనీసం రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. వచ్చే సీజన్ నాటికైనా పాతవి కలిపి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ ఇంకా పదివేల కోట్ల పెండింగ్ ఉందని వెంటనే విడుదల చేసి అందరికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారం పడిందని ఆరోపించారు. చమురు ధరలు తగ్గిన గ్యాస్ ధరలు పెంచడం సరైనది కాదన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు గ్యారెంటీగా అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల విషయం గ్రామాలను మోడల్ గా ప్రకటించిన ఆ ఇండ్లు పురోగతి కావడం లేదన్నారు. ట్రంపు సుంకాలు, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజల జీవన కష్టాలు మరింతగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టి సామాన్యులకు అందుబాటులో నిత్యవసర వస్తువులు ఉండే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డీ.మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు ఏం.రవినాయక్, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఎండి.అంజద్, నాయకులు పాదూరీ గోవర్ధనా, ఉన్న వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రామారావు పాల్గొన్నారు.



## నిరుపేద వధువుకు పుస్తెమెట్టలు అందజేత

### సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా



**తుంగతుర్తి-నవభూమి,** భావితరాలకు మన సనాతన ధర్మం తెలియజేయడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్టు సేవా మందిరంలో తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద వధువు వల్దాస్ రేణుక వైష్ణవి వివాహ నిమిత్తం మిర్యాల శివకుమార్ కవిత దంపతులు ఆర్థిక సహకారంతో వధువుకు పుస్తెమెట్టలను అందించారు. ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా విజయలక్ష్మి దంపతులు వధువుకు నూతన పట్టువస్త్రాలు అందించారు. ట్రస్టు కన్వీనర్గా ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ శ్రీ వామనాష్ట స్వామీజీ ఆశీర్వాదంతో జి సాయి హైదరాబాద్ వారి అధ్యక్షతన సదాచార్ ట్రస్ట్ ప్రారంభించి ఇప్పటివరకు తెలంగాణలో 94 మందికి ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద వధువుల కు పుస్తె మెట్టలు నూతన వస్త్రాలు అందించడం జరిగింది అని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూమతంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన వధువు పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, తో ముందుగా సంప్రదించాలని తెలిపారు. ఎవరైనా దాతలు సహకారం చేయాలనుకుంటే పుస్మిట్టలు చేయించి ఇచ్చినట్లయితే మీ చేతుల మీదుగా వధువుకు అందజేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు మిరియాల శివకుమార్ కవిత, ఈగ విజయలక్ష్మి, హనుమండ్ల పుష్ప, ఇమ్మడి పద్మ, టి కళ్యాణ్, గుండా మణికుమార్, పోల్దాస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దగూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ పిఎస్ఎస్ చైర్మన్ పకీరు మల్లారెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు పకీరు నర్సిరెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 10** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ప్రజా పాలన అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని సిఎస్ మాజీ చైర్మన్ పక్కూరు మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పకీర్ నర్సిరెడ్డి అన్నారు.మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన కొంగరి బుచ్చిరెడ్డి 16,500, వేణు 60 వేల రూపాయలు, శ్రీరామ యాదగిరి 44000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా ఆర్థిచెక్కులను గురువారం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని ఆయన తెలిపారు గతంలో ఐదు లక్షల రూపాయలు ఉన్న సీఎం రిలీఫ్ అండ్ ఇప్పుడు పది లక్షల రూపాయలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని వారు తెలిపారు. ఆపదలో ఉన్న బాధితులకు ఈ పథకం అప్పారంలా మారిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.



# సన్నబియ్యం లబ్ధిదారులతో సహపంక్తి భోజనం

## చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 10:-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉందని అడగడంతో గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయేవాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపునిండా తృప్తిగా తింటున్నానని చెప్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు బండీ యాదగిరిరెడ్డి, చల్లా వెంకన్న, వెంకటయ్యలు పాల్గొన్నారు.

# గ్రామ,గ్రామాన వాడవాడలా పోషణ పక్షం








**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 10:-** ప్రతిపాదిత నేపద్యం-1 మొదటి1000 రోజులపై దృష్టి నేపథ్యంలో పోషణ మాసం కార్యక్రమం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఐసీడీఎస్ పీఓ రేఖల మమత అధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడల్లో గురువారం నిర్వహించారు. మిర్యాలగూడ మండలం బండమీదగూడెం సెక్టార్ పరిధిలోని తడకమల్ల-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. శిశు వులలో ఇన్ఫెక్షన్లు నివారించడానికి చేతులు కడుకోవడం పరిశుభ్రత నిర్వహించడంపై తల్లులకు అవగాహన కలిపించారు. రక్తహీనత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రక్తపరిక్ష శిబిరం ను ఏర్పాటు చేషారు. రక్తపరిక్ష శిబిరంలో గర్భిణిలకు కౌమారదశలో ఉన్న పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించారు.గర్భిణీ, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లల తల్లులకు, కౌమారదశ బాలికలకు రక్తహీనత గురించి అవగాహన కలిగించి, చేతుల పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను గురించి వివరించారు. ఆరోగ్యలక్మి ఒక్కపూట సంపూర్ణ భోజనం అంగన్వాడీ కేంద్రంలో ప్రతీ గర్భిణీ, బాలింత తిని వెళ్లాలని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు సూపర్ వైజర్ హేమాదేవి, గ్రామకార్యదర్శి మురళీమోహన్, లేబ్ టెక్నీషియన్ సైదులు, జిల్లా మహిళా సాధికారత లిటరసీ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు అబేదా, జి.మాధవి మెహరున్నిసా, జ్యోతి, భారతి, హెల్పర్లు జె.లక్మమ్మ టి.మణెమ్మ, వి.అంజమ్మ, ఆశ కార్యకర్త బి.శైలజ ఎఎన్ఎం బి.వనజ గర్భిణీ ,బాలింతలు, కిశోరబాలికలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు విద్యానగర్ అంగన్వాడీ సెంటర్లో పోషణ పక్షంలో బాగంగా చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు మల్టీ గ్రైన్పై అవగాహన తల్లులకు కల్పించారు. ఆశా వర్కర్లు టీచర్స్ చిన్నమ్మ, లత, నర్మద, హెల్పర్స్ విజయలక్ష్మి పాల్గొన్నారు. పోషణ పక్షంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు, కౌమారదశ బాలికలకు రోజు తీసుకునే పోషకాహారం ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని పరిశుభ్రంగా లేనియెడల రోగాల బారిన పడతామని తెలియజేస్తూ స్త్రీలలో రక్తహీనత నిర్మూలనకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, తగు జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పి నాగలక్ష్మి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సభ్యులు ఆశా వర్కర్స్ రాణి, మల్లీశ్వరి అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, ఝాన్సీ, సరిత, పద్మ, గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు యువకులు పాల్గొన్నారు

# మిల్లర్లు ధాన్యానికి మద్దతు ధర అందించకపోతే చర్యలు

**మిర్యాలగూడ, నవభూమి,** : రైతులు మిల్లు పాయింట్లకు వద్దకు తెస్తున్న ధాన్యానికి మద్దతు ధర అందించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రైస్ మిల్లర్లకు సూచించారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లులో ధాన్యం ధరను తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లుగా తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయని, ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందే అని రైస్ మిల్లర్లకు ఆదేశించారు. ధాన్యం క్వాలిటీని బట్టి కొద్ది మేరకు తగ్గించవచ్చు కానీ రూ.2,000 నుండి రూ.2,100 వరకు ధరలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్ మిల్లుల వద్ద అమ్మకానికి వచ్చిన ట్రాక్టర్లను క్రమ పద్ధతిలో ఉంచి కొనుగోలు చేయాలన్నారు.ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా సంబంధిత రైస్ మిల్లుల వారే చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్ఎంటి ధాన్యం కొనుగోలులో కొంతమంది మిల్లర్లు నిర్లక్ష్యంగా ఉన్నారని, వారి తీరు మారకపోతే మిల్లులు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేయకపోతే చర్యలు ఉంటాయన్నారు. పట్టణ శివారులోని రైస్ మిల్లులో పది టన్నులకు 40 కిలోల తూకం తేడాలు ఉన్నాయని ఇకమీదట ఇలాంటి చర్యలకు పాల్పడితే వేబ్రిడ్జి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## అంగన్వాడిలు ఇక నుండి పూర్వ ప్రాధమిక పాఠశాలలు



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 10:-** సమగ్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనీ అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఇక నుండి పూర్వ ప్రాధమిక పాఠశాలలు(ప్రీ ప్రైమరీ స్కూల్స్) గా మారనున్నాయి. తొలుత మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోనేపూర్వ ప్రాధమీక విద్య (ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్)అందించనున్నామని మెటీరియల్ సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం అందించింది. అయితే జాతీయ విద్యా విధానంలో భాగంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ తప్పని సరి అని పేర్కొనడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి - పూర్వ ప్రాధమిక పాఠశాలలుగా పేర్ల బోర్డులను తయారు చేసి ఆయా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ప్రాజెక్టులకు పంపించారు. మండలాల్లో, పట్టణాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల గ్రామాల పేర్లు ముద్రించి పంపారు. వీటిని ఎప్పుడు అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చెస్తారని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతను ప్రశ్నించగా త్వరలో ఏర్పాటు చేస్తామని వివరించారు. మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడి కేంద్రాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అన్ని కేంద్రాల్లో ముందస్తు ప్రాధమిక విద్య తప్పనిసరిగా అందస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల భవనాల గోడలపై పూర్వ ప్రాధమిక పాఠశాలల బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ తెలిపారు.

## త్రిశక్తి వనిత గ్రూప్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో మంచి సేవా కార్యక్రమం : పసుపర్తి జ్యోతి



**సూర్యాపేట** త్రిశక్తి వనిత గ్రూప్ సభ్యులు ఉప్పల ఆనంద్ లలిత ఆధ్వర్యంలో వారి కుమారులు సాత్విక్ మరియు సాకేత్ రామ్ ఇద్దరు పుట్టినరోజు సందర్భంగా బర్లపెంట బజార్ రజీవ్ నగర్ లోని ఒక ప్రైమరీ స్కూల్లో స్కూల్ హెడ్మాస్టర్ రూపా దేవి మరియు స్కూల్ సిబ్బంది సహకారంతో అద్భుతమైన రీతిలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎంతో ఖర్చు పెట్టి గోడలపై పెయింటింగ్ మరియు విద్యార్థులకు చక్కగా చదువుకునే విధంగా గోడలపై పిల్లలకు సంబంధించిన అందమైన అక్షరాలు మరియు డ్రాయింగ్ గోడలపై చక్కగా తీర్చిదిద్దారు స్కూల్ వాతావరణాన్ని అద్భుతంగా మార్చారు. అలాగే ఈరోజు వారి వివాహ దినోత్సవం సందర్భంగా పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో లలిత ఆనంద్ ఉప్పుల కుసుమ ప్రదీప్ కుమార్ పసుపర్తి కృష్ణమూర్తి త్రిశక్తి వనిత గ్రూప్ సభ్యులు అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసాము అని పసుపర్తి జ్యోతి కృష్ణ మూర్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మండల నూతన వ్యవసాయ అధికారిగా శైలజ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 10** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం మండల నూతన వ్యవసాయ అధికారిగా ఏ శైలజ బాధ్యతలు స్వీకరించారు. కాగా ఈమె రాజేందర్ నగర్ లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏవో గా పని చేస్తూ బదిలీగా ఇక్కడికి రాగా ఇక్కడ పనిచేస్తున్న కే శైలజ రాజేందర్ నగర్ లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏవోగా బదిలీపై వెళ్లారు. నూతన ఏఓకి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో నరేష్, సోనీ ,మానస తదితరులు ఉన్నారు.

### మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి

# తూట్లు పొడుస్తున్నది

- రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది
- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 10:-** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని, రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర విత్తన ఆభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలు చేత బూని పాదయాత్ర నిర్వహించారు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మోడీ ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్, సీనియర్ నాయకులు పీ.రామలింగయ్య, సయ్యద్ మహబూబ్ ఆలీ, బ్లాక్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నుకల వేనుగోపాలెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి. జాని, మోయిజ్, షేక్ అజారుద్దీన్, బసవయగౌడ్, కాంతారెడ్డి, గాజుల శ్రీనివాస్, బెజ్జం సాయి, ఇజ్రాయిల్, ఎన్ఎస్ ఐయు








జిల్లా అధ్యక్షుడు ఎండి. ఆరిఫ్, పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే

**బీబీనగర్, ( నవభూమి):** వృద్ధాప్యంలో బాధపడుతున్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం బీబీనగర్ మండల కేంద్రంలో దాతల సహకారంతో రూ.40లక్షలతో నిర్మించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం భవనాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల భద్రతకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తెచ్చాయని, వాటిని సక్రమంగా ఉపయోగించుకోవడం లేదన్నారు. పిల్లలు పట్టించుకోవడం లేదని చాలామంది ఫిర్యాదులు చేస్తున్నారని, చర్యలు తీసుకునేలోపే మళ్లీ వచ్చి పిల్లలపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టడం ఇష్టం లేదని, కన్నపేగు అడ్డొస్తుందని వృద్ధ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇదే రక్తసంబంధం గొప్పతనమని చెప్పారు. రాష్ట్రంలో 40లక్షల మంది వయోవృద్ధులు ఉండగా, వారిలో మూడు లక్షల నుంచి నాలుగు లక్షల వరకు పెన్షన్‌దారులు ఉన్నారన్నారు. వీరందరికీ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించని కారణంగా ఆస్పత్రులు వైద్య సేవలు నిలిపివేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ప్రతీ ఒక్కరికి రూ.10లక్షల ఇన్స్యూరెన్స్ సౌక ర్యం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం తమ దృష్టికి తెచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు కాసుల సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ భగత్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారావు, జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్‌రావు, నాయకులు ఆగమయ్య గౌడ్, లింగారెడ్డి, గోళి ప్రణీత, శ్యాంగౌడ్, నరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.



# రాజీవ్ యువవికాసం లక్ష్యాలు ఖరారు

**యాదాద్రి( నవభూమి)):** నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథ కం కింద యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆసక్తి ఉన్న వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14వ తేదీవరకు అవకాశాన్ని కల్పించింది.రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నా రు. చివరి తేదీని పొడిగించడంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 6,076 దరఖాస్తులు, ఎస్టీ కార్పొరేషన్‌లో 1,607, బీసీ కార్పొరేషన్‌లో 14,423, ఈబీసీ కార్పొరేషన్‌లో 404, మైనార్టీ కార్పొరేషన్‌లో 930, క్రిస్టియన్ కార్పొరేషన్‌లో 36 దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే వారిలో వ్యవసాయ అనుబంధ పథకాలకు 21-60 సంవత్సరాలు, వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాల వయసు గల వారిని అర్హులుగా ప్రకటించింది. కుటుంబంలో ఒకరికి మాత్రమే పథకం వర్తించేలా మార్గదర్శకాలు జారీచేసింది. జిల్లాలో ఏఏ కార్పొరేషన్ల కింద ఎంతమంది లబ్ధిదారులను ఎంపిక చేయాలన్న అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అన్ని శాఖలకు కూడా యూనిట్లు మం జూరుపై లక్ష్యాలను నిర్దేశించింది. ఈ మేరకు యూనిట్లు, నిధులు కూడా మంజూరు చేసింది.స్వయం ఉపాధికి రుణాలు ఈ పథకం కింద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి



రుణా లు మంజూరు చేయనున్నారు. బ్యాంకుల సమ్మతి ద్వారా వ్యవసా య ఆధారిత పరిశ్రమలు, గేదెలు, కోళ్ల పెంపకం, మైనర్ ఇరిగేషన్‌తోపాటు కిరాణ, ఇతర దుకాణాలకోసం రుణాలు మంజూరు చేయనున్నారు. రూ.50వేల నుంచి రూ.4లక్షల వరకు రుణాలు మంజూ రు చేయనున్నారు. ఈ పథకం కింద 100 శాతం నుంచి 70శాతం వరకు సబ్సిడీ మంజూరు చేయనున్నారు. రూ.50వేల రుణం పొందే వారికి 100శాతం సబ్సిడీ, రూ.లక్ష వరకు 90శాతం సబ్సిడీ.. 10శాతం బ్యాంకు రుణం, రూ.2లక్షల వరకు 80శాతం సబ్సిడీ, 20 శాతం బ్యాంకు రుణం, రూ.2నుంచి రూ.4లక్షల వరకు 70శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు రుణం అందుతుంది. మైనర్ ఇరిగేషన్ పథకాల కింద బ్యాంకు రుణం లేకుండా 100శాతం సబ్సిడీ ప్రభుత్వం అవకాశం కల్పించింది.యువత సద్వినియోగం చేసుకోవాలి : జె.శ్యాంసుందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం రూపొందించిన వెబ్‌పోర్టల్‌లో వోబీఎంఎస్ఎస్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన ధ్రువపత్రాలతో గ్రామీణ ప్రాంతాల వారు ఎం పీడీవో, పట్టణ ప్రాంతాల వారు మునిసిపాలిటీల్లో కమిషనర్లకు దరఖాస్తులు అందజేయాలి. ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించి ది. జిల్లాలోని యువత సద్వినియోగపరుచుకోవాలి.

# మామిడికాయకు ధరల కోత

**భానుపురి, ( నవభూమి):** మామిడి సాగు చేసిన రైతులను మండీ వ్యాపారులు ధరల కోతలు విధించి నడ్డివిరుస్తున్నారు. సిండికేట్‌గా మారి ధరలను తగ్గిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే డిమాండ్ లేదని సాకు చెబుతూ దోచుకుంటున్నారు. ఇతరరాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాపారులు ధరలను తగ్గిస్తున్నా అడిగే నాథుడే కరువయ్యారు. రెండు రోజుల కిందటే మార్కెట్ ప్రారంభమైన మార్కెట్‌కు ఇబ్బడిముబ్బడిగా దిగుబడి వస్తోంది. వివిధ సాకులతో వ్యాపారులు ధరలను కోత విధిస్తున్నారు. అయినా ధరలపై వ్యాపారుల నియంత్రణపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. మార్కెట్ ఫీజు వస్తుందని గుట్టుచప్పుడు కాకుండా ఉంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. 99శాతం మామిడి తోటలను కౌలుకు తీసుకుని రైతులు సాగు చేస్తున్నారు. తోట యజమానికి కౌలు, పూత దశ నుంచి కాతదశ వచ్చే వరకు మందులను పిచికారీచేయడం, కోతుల భారీ నుంచి, ఈదురు గాలుల నుంచి తప్పించుకుని మామిడి పంటను మార్కెట్లకు తీసుకువస్తే వ్యాపారులు సిండికేట్ అవుతున్నారు. ఈదురుగాలులు వస్తే చాలు వ్యాపారులు అమాంతంగా ధరలను తగ్గిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్‌రోడ్డులో మామిడికాయల మండీలు 9 నుంచి 12 వరకు ఉన్నాయి. వీటిపై అధికారుల పర్యవేక్షణ కరువైంది.ఒక్క రోజులో రూ.19 వేలు కోత కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన రైతు బాలబోయిన సత్యనారాయణ స్థానికంగా ఉన్న మామిడితోటలోని 13.20 ఎకరాలను కౌలుకు తీసుకున్నారు. పంటను కాపాడుకోవడానికి నానాకష్టాలు పడ్డారు. తోటకు రూ.9 లక్షలు కౌలు చెల్లించాల్సి ఉండగా, వివిధ రకాల పిచికారీ మందులకు రూ.5 లక్షలు ఖర్చు చేశాడు. పూత దశ నుంచి పంట చేతికందే వరకు ఏడుసార్లు మందులను పిచికారీ చేశాడు. పూత దశలో, ఆ తర్వాత నూక పడిపోకుండా, బటానీ గింజ, శనగగింజ, నిమ్మకాయ సైజు వచ్చే వరకు, మంచు కురిసిన సమయంలో, కాయలపై మంగు రాకుండా మందులను పిచికారీ చేశాడు.సూర్యాపేటలో మార్కెట్‌లో కొనుగోళ్లు మంగళవారం ప్రారంభమైందని తెలిసి 2 టన్నుల మామిడికాయలు తీసుకువచ్చారు. కాగా టన్నుకు రూ.59 వేల ధర పలికింది. ధర మంచిగా వస్తుందన్న ఆశతో బుధవారం మరో టన్నున్నర పంటను తీసుకువచ్చాడు. కానీ ఈసారి వ్యాపారులు సిండికేట్‌గా మారి రూ.38 వేలకే పాటపద్దారు. ఇదేం అన్యాయమని ప్రశ్నించిన సత్యనారాయణను దబాయించారు. ఈ క్రమంలో కమీషన ఏజెంట్ కల్పించుకుని మరో రూ.2 వేల ధర పెంచి రూ.40 వేలకు పాడించాడు. దీంతో ఒక్కరోజు తేడాలో రూ.19 వేల ధర వ్యాపారులు కోత విధించారు. ఈదురుగాలులకు పడిపోయిన కాయ తెచ్చారని సాకు చెప్పడం వ్యాపారులకు, కమీషనదారులకు పరిపాటైంది. దీనికి తోడు హమాలీ ఖర్చు, గుమస్తాల మాములు, కమీషన, మార్కెట్‌ఫీజు పేరుతో స్లిప్‌లను ఇస్తున్నారు. రూ.100కు రూ.14 చొప్పున కటింగ్ చేసుకుంటున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.



## జీతం కోసం ధర్నా చేసిన ప్రైవేట్ స్కూల్ టీచర్

### తాను చదువు చెప్పే పాఠశాల ముందు పిల్లలు చూస్తుండగా నిరసన తెలిపిన ఉపాధ్యాయుడు





**నవభూమి,** తాను చదువు చెప్పిన పాఠశాల ముందు పిల్లలు చూస్తుండగా జీతం కోసం స్కూల్ ముందు ధర్నాకు దిగడంతో తన పేద పరిస్థితిని అర్థం చేసుకున్న పలువురిని కన్నీరు పెట్టించింది. పాఠశాల యజమాన్యం నుండి గత రెండు నెలలుగా సుమారు 18 వేల రూపాయలు జీతం అందకపోవడంతో కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు చోటు చేసుకోవడం వల్ల ఈ నెల నుండి స్కూల్లో ఉపాధ్యాయునిగా బోధించడం వెళ్లకుండా కూలి పనిగా వెళుతున్నానని తన ఆవేదన వ్యక్తం చేశాడు . జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ కే స్కూల్ లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పోలుమల్ల గ్రామానికి చెందిన నల్ల ఆదిరెడ్డి పరిస్థితిని వివరించారు. మేనేజ్మెంట్ అందుబాటులో లేకపోవడంతో సకాలానికి జీతం అందకపోవడంతో కుటుంబంలో పూట గడవని ఆర్థిక ఇబ్బంది వచ్చినందున ఎలాగైనా తనకి జీతం ఇప్పించాలని స్కూల్ ముందు నిరసన వ్యక్తం చేశారు.

## పెన్ పహాడ్‌లో ఐకెపి కేంద్రం ప్రారంభం

### తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్



**పెన్ పహాడ్, ప్రతినిధి ఏప్రిల్ 10 ( నవభూమి)** పెన్పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఏ ఈ ఓ స్వప్న, సొసైటీ సీఈఓ సోమ్లా నాయక్,డైరెక్టర్ గూడెపురి రవి, సిబ్బంది లక్ష్మణ్, ఒగ్గు సైదులు, రైతులు తూముల ఇంద్రసేనారావు,రంగినేని విజయ్ కుమార్, ఒగ్గు గోపి, దాసరి శ్రీను, సూర్యనారాయణ, లక్ష్మీ కాంతారావు, లింగయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవాలి

**పెన్‌పహాడ్ ప్రతినిధి, ఏప్రిల్ 10( నవభూమి)** పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం కొరకు ఏప్రిల్ 14 తో గడువు మూయనుండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆన్లైన్ అప్లికేషన్ ఫారం తో పాటు కావాల్సిన వివిధ డాక్యుమెంట్లు అటాచ్ చేసి తొందరగా ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని పెన్ పహాడ్ ఎంపీడీవో జె.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైస్ మిల్లులో తూనికలు కొలతల అధికారుల తనిఖీ

**మిర్యాలగూడ, నవభూమి,** : మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ పరిధిలోని మహా తేజ రైస్ మిల్లులో గురువారం జిల్లా తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో వే బ్రిడ్జిని తనిఖీ చేసి రైతుల ధాన్యం కొలతలను పరిశీలించారు. వే బ్రిడ్జిలో పది టన్నుల ధాన్యంకు 40 కిలోలు తేడా వస్తుండడంతో గుర్తించి వే బ్రిడ్జిని సీజ్ చేశారు. రూ.1.25 లక్షలు జరిమానా